# కావలి గగ్గోలు!

## మునిసిపాలిటీవల్ల సౌకర్యాలులేవుకానీ పదేళ్ళలో ఇళ్ళపన్ను మాత్రం పదింతలైంది!

కావలి పౌరజీవితం నానాటికి తీసికట్టు నాగంభొట్లు అన్నట్టు తయారవుతూంది. మురికివాడల శుభ్రతకు బదులు ప్రతివీధీ ఒక మురికివాడ అవుతూంది. ఎక్కడ చూసినా పెంటకుప్పలు, పందుల మందలు! మురుగునీటి కంపు నాసాపుటాలను బద్దలు చేస్తుంటుంది. రాత్రిళ్ళు దీపాలుండవు, దోమలు నిద్రపోనివ్వవు. కొన్ని ప్రాంతాల్లో అయితే రోడ్డువేసి దశాబ్దాలు గడిచాయి. ఒక్క ప్రాథమిక పాఠశాలకూ సొంతభవనమంటూ లేదు. కూరగాయల మార్కెట్టు దుస్థితి చెప్పనలవికాదు.

ఒకరికి ముగ్గురు శానిటరీ ఇన్స్పెక్టర్లున్నా, శానిటేషనన్నమాట ఊళ్ళో కనిపించదు. టౌన్‌మధ్యలో రోడ్డుప్రక్కన బిచ్చగాళ్ళ గుడిసెలు. అవి అవాంఛితశిశువులకు పుట్టినిల్లు. రాత్రిళ్ళు కొన్నిరోడ్లు అవే చీకటి తవ్వాలకు ఉనికిపట్టులు, కాటన్‌మార్కెట్టు వగైరా బజారులకు రచ్చపట్టులు.

### జిల్లావార్తలు

నగరం గుడ్డిదైనా దానాకు తక్కువలేదన్నట్లు, మునిసిపాలిటీ సౌకర్యాలు కల్పించేవాటి ఏమీలేకపోయినా, పన్నులభారం మటుకు నానాటికీ పెరిగిపోతూంది. 1968 లో కావలి పంచాయతీ మునిసిపాలిటీగా మారేప్పటికి ఇళ్ళపన్నులు 90 వేల రూపాయలుండేవి. మునిసిపాలిటీగానే ఆ మొత్తం రు 2 72 968 లకు పెరిగింది. 1978లో రెవిజన్ జరిగేటప్పటికి రు 6, 82, 858 లయింది. ఇప్పుడామొత్తం హెచ్చు తక్కువ 12 లక్షలకు పెరిగిపోనుంది అంటే పదిసంవత్సరాల్లో పదింతలుగా పన్నులభారం పెరిగిందన్నమాట. కొన్ని ప్రాంతాల్లో పాతపన్నుకంటే కొత్తపన్ను ఎనిమిదితొమ్మిదిరెట్లు పెరిగినట్లు చెప్తున్నారు. పదులుకట్టేవారు వందలు, వందలు కట్టేవారు వేలు చెల్లించాల్సి వస్తూంది. ఈ పన్నులబాధకు పేద, ధని అనే భేదంలేకుండా అందరూ ఆందోళన చెందుతున్నారు.

ఈ వారంలో కొత్తడిమాండ్లు అంద

—కొరవ 9 వ పేజీలో




# తొలకరి వర్షాలలో తెగుళ్ళకు తట్టుకొనే కొన్ని వరి రకాలు

తొలకరి వర్షాలు ప్రారంభించే సమయంలో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, మధ్యప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలలో గాల్‌మిడ్జిద్వారా వరిచేలకు విపరీతమైన నష్టం సంభవిస్తూంది.



### గాల్ మిడ్జి దాడికి తట్టుకొనేవి

కటక్‌లోని కేంద్ర వరిపరిశోధనసంస్థ గాల్‌మిడ్జిదాడికి తట్టుకొనే అనేక వరిరకాలను రూపొందించింది. సి. ఆర్.-94-సి. ఆర్. ఎస్. 1512-1, సి. ఆర్. 94-221-3, సి. ఆర్. 95--46-1, సి. ఆర్. 94-2, ఆర్. ఎస్. 16 2-1 మరియు సి. ఆర్. 95-46-1 రకాలను ఒరిస్సాలోని సంబల్‌పూర్ జిల్లాలో 1976 ఖరీఫ్ ఋతువులో పండించిచూడగా ఇవి గాల్ మిడ్జిదాడికి తట్టుకొని హెక్టారుకు 4 నుండి 6 టన్నుల పంటనిచ్చినట్లు తేలింది.

### మిడతల దాడికి తట్టుకొనేవి

దేశంలోని వివిధ ప్రాంతాలలో మిడతల దాడివల్ల వరిపంటకు ఇటీవల ఎంతో నష్టం కలుగుతూంది. వ్యవసాయశాస్త్రజ్ఞులు 'గ్రీన్‌హౌస్'లో చేసిన పరిశీలనల ననుసరించి సి. ఆర్. 57-21, సి. ఆర్. 95-13-3, సి. ఆర్. 190-62-13 అనే వరిరకాలు మిడతల దాడికి ఒక మోస్తరుగా తట్టుకొనగలవని తేలింది. ఈ రకాలను మిడతలదాడి ఎక్కువగావుండే ప్రాంతాలలో ఇప్పుడు పరీక్షిస్తున్నారు.

### బాక్టీరియల్ బ్లయిట్ తెగులుకు తట్టుకొనేవి

సి. ఆర్-44 వరుసకు, సి. ఆర్.-129 వరుసకు చెందిన వరిరకాలు బాక్టీరియల్ బ్లైట్ తెగులుకు బాగా తట్టుకొనగలవని వివిధ రాష్ట్రాలలో జరిపిన పరిశీలనలద్వారా తేలింది. సి. ఆర్-44 వరుసకు చెందిన కొన్ని వరిరకాలు హెక్టారుకు 600 కిలోగ్రాములవరకూ పంటనిచ్చినట్లు తేలింది. దీంతో పోల్చినప్పుడు ఐ. ఆర్. -8 వరిరకం హెక్టారుకు 4 300 కిలోగ్రాముల పంటమాత్రమే పండింది

### ఆకుమచ్చ తెగులు

ఐ. ఇ. టి. 4140, ఐ ఇ టి 4141, ఐ. ఇ టి. 2815 వరిరకాలు ఆకుమచ్చ తెగులుకు ఒకమోస్తరుగా తట్టుకొనగలవని తేలింది.

### టుంగ్రో విషక్రిముల దాడికి తట్టుకొనేవి

ఆర్. పి. 884-10-28-91-20, ఆర్. పి 1140 - 47 - 2 7, ఆర్. పి, 1149-10 - 7 - 97, ఐ. ఇ. టి- 6057 ఐ. ఇ టి- 6068 వరిరకాలు టుంగ్రో విషక్రిముల దాడికి తట్టుకొనగలవని నిరూపించబడింది. పొట్టివరిరకాలలో ఐ ఇ టి. 6076, ఐ ఇ. టి 6109, ఐ ఇ. టి. 6121 వరిరకాలు తెగుళ్ళకు తట్టుకొని మంచి పంటల నీయగలవని తేలింది.

### వివిధరకాల చీడలకు తట్టుకొనేవి

రెండు లేక అంతకంటే ఎక్కువ చీడలకు, తెగుళ్ళకు తట్టుకొనే వరిరకాలను రూపొందించారు. వీటిలో సి. ఆర్. 161-661, సి. ఆర్. 161-42-16, సి. ఆర్. 189-62-15, సి. ఆర్. 189-4, సి. ఆర్. 188-1, సి. ఆర్. 200-1, సి. ఆర్. 190-162-13, సి. ఆర్. 1, సి. ఆర్. 191-4 వరిరకాలు మంచి పంటల నివ్వటమేగాక గాల్‌మిడ్జి మిడతలు, పచ్చ పురుగులు మొదలైనవి ప్రధానమైన చీడల బారికి గురికాకపోవటమేకాక అగ్గితెగులు, ఆకుమచ్చతెగులు, టుంగ్రో విషక్రిములు మొదలైన తెగుళ్ళ దాడికూడా తట్టుకొనగలవని తేలింది.

సి. ఆర్. 199 వరుసకు చెందిన రెండు వరిరకాలు గాల్‌మిడ్జికి అగ్గితెగులకు తట్టుకొనగలవని తేలింది.

(ఐ. సి. ఏ. ఆర్.)

★

కోవూరు కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ

## షేరుహోల్డర్లకు విజ్ఞప్తి

కోవూరు కో-ఆపరేటివ్ చక్కెర ఫ్యాక్టరీ డిసెంబరు '78 నుండి గాని, జనవరి 79 నుండి గాని, చక్కెర తయారుచేయుట ప్రారంభించును. 1979-80 చెఱకు ఆడు సీజనుకు (డిసెంబరు '79 నుండి ఏప్రిల్ 80 వరకు) షుమారు 6,000 ఎకరములలో చెరకు వేయవలెను. ఈ చెరకును జనవరి '79 నుండి ఏప్రిల్ '79 వరకు నాటవలెను. దీనికోసము షుమారు 15,000 నుండి 18,000 టన్నుల చెరకు విత్తనము కావలెను. అంత విత్తనము సరఫరా చేయుటకు మన జిల్లాలో విత్తనము ఉండదు. ప్రస్తుతము వేసివున్న చెరకు 78-79 సీజనుకు ఫ్యాక్టరీకే చాలదు. అందుచేత షేరుహోల్డర్లందరూ సెప్టెంబరు నెలలో తలా ½ ఎకరములో చెరకు వేయవలసినదిగా విజ్ఞప్తి చేయుచున్నాము. 1/2 ఎకరములో వచ్చు చెరకు '79 నాటు సీజనులో 5 ఎకరములకు సరిపడును.

షేరుహోల్డర్లందరూ విత్తనము కొరకు ఫ్యాక్టరీ వ్యవసాయ సిబ్బందిని సంప్రదించి తగు సలహాలు పొందవలసినదిగ విజ్ఞప్తి చేయుచున్నాము.

—మేనేజింగ్ డైరెక్టరు

